

ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



బైక్ ర్యాలీలో పాల్గొన్న సాయికిరణ్‌యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు

# కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు

- భారీ మెజార్టీతో గెలిచి హ్యాట్రిక్ సాధిస్తా
- బైక్‌ర్యాలీలో మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్



బైక్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్ నవంబర్ 28: భారీ మెజార్టీతో గెలిచి హ్యాట్రిక్ సాధిస్తానని సనత్‌నగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మంగళవారం నియోజకవర్గం పరిధిలోఎని వివిధ ప్రాంతాల్లో ఆయన భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పద్మారావునగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి ఈ ర్యాలీని ప్రారంభించారు. ముషీరాబాద్, కృష్ణా నగర్ కాలనీ, గాంధీనగర్ పోలీస్‌స్టేషన్, జబ్బార్ కాంప్లెక్స్, సిటీలైట్ హోటల్, మోండా మార్కెట్, మహంకాళి టెంపుల్, మినిస్టర్ రోడ్డు, రసూల్‌పురా జంక్షన్, పాటిగడ్డ, ప్రకాశ్‌నగర్, బేగంపేట్, గ్రీన్ పార్కు హోటల్, కనకదుర్గా దేవాలయం, సత్యం థియేటర్, ఎస్ ఆర్ నగర్ కమ్యూనిటీ హాల్,బల్కంపేట్ టెంపుల్, ఫతేనగర్ బ్రిడ్జి సనత్‌నగర్ బస్టాప్, జెక్ కాలనీ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. సుమారు 5 కిలో మీటర్ల మేర పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. మంత్రి తలసాని ఓపెన్ టాప్ ప్రచార రథంపై నిల్చొని ప్రజలకు అభివాదం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో వెనకబడిన సనత్‌నగర్ నియోజకవర్గాన్ని తొమ్మిదన్న సంవత్సరాల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. సీసీ రోడ్లను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. రూ 45 కోట్లతో బేగంపేట్‌లో నాలా అభివృద్ధి పనులు చేపట్టి ముంపు సమస్యను పరిష్కరించామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో రూ. 1400 వందల కోట్లతో విలువైన అభివృద్ధి పనులు చేశామన్నారు. సంక్షేమ కార్యక్రమాలు కూడా అర్హులకు అందిస్తూ వస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గెలిచిన తర్వాత ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తూనే ఉంటామని తెలిపారు. బీజేపీ కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. ఈ ర్యాలీలో సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్‌యాదవ్, కార్పొరేటర్‌లు మహేశ్వరి, లక్ష్మీబాల్‌రెడ్డి, హేమలతా, మాజీ కార్పొరేటర్‌లు అరుణగౌడ్, శేషుకుమారి, ఆకుల రూప, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శ్రీహరి, పవన్ కుమార్‌గౌడ్, శేఖర్ ముదిరాజ్, మహ్మద్ అఖిల్ హమ్మద్, ఆకుల హరికృష్ణ, స్కైలాబ్, దర్మేందర్ యాదవ్, మహేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌తో అన్ని వర్గాల అభివృద్ధి...**

అమీర్‌పేట్, నవంబర్ 28 : సీఎం కేసీఆర్ సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోందని సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే కాంగ్రెస్, బీజేపీలు ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అడిగె నైతిక హక్కు లేదన్నారు. సనత్‌నగర్ జాఫ్రీ మసీదు రోడ్డులో ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన భారీ బహిరంగ సభలో హజ్ కమిటీ చైర్మన్ మహ్మద్ సలీం, వక్ఫ్ బోర్డు చైర్మన్ మసీఉల్లా ఖాన్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలకే పరిమితం కాకుండా గడిచిన తొమ్మిదేళ్లలో నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో జామా మసీదు జాఫ్రీ అధ్యక్షులు సయ్యద్ నుమానుద్దీన్, కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయలలు ఖలీల్‌బేగ్, జమీర్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

**మీ వాడిని, ఆశీర్వదించండి ..**

బన్సీలాల్‌పేట్, నవంబర్ 28 : తొమ్మిన్నరేండ్లలో సనత్‌నగర్ నియోజకవర్గాన్ని అద్భుతంగా అభివృద్ధి చేశానని, ప్రజలకు మరింత సేవ చేయడానికి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని అరుణజ్యోతి కాలనీ, సున్నంబట్టి ప్రాంతాలలో ఆయన ప్రజలతో ముఖాముఖీ నిర్వహించారు. సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి అని, మేనిఫెస్టోలో పెట్టినట్టు గ్యాస్ సిలిండర్‌ను రూ.నాలుగు వందలకే ఇస్తామన్నారు. బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ హేమలత, డివిజన్ ఇన్‌చార్జి పవన్‌కుమార్ గౌడ్, లక్ష్మిపతి, ఏసూరి మహేశ్, డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, కార్యదర్శులు మహేందర్, రాజేందర్, లంబుశ్రీను, లంకరాజు, భరత్‌కుమార్ పాల్గొన్నారు.



సభకు హాజరైన కాలనీ నివాసితులు




బోయిగూడలో ప్రజలతో ముఖాముఖి సమావేశంలో మాట్లాడుతున్న తలసాని



మంత్రి తలసానికి మద్దతు తెలిపిన బోయిగూడలోని కళారంగ్ కాలనీ వాసులు



తలసానిని సన్మానిస్తున్న మహ్మద్ సలీం, మసీఉల్లా ఖాన్ తదితరులు



ప్రచారంలో భాగంగా బొట్టి పెట్టి ప్రచారం చేస్తున్న మహిళా నేతలు



బోయిగూడలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి కృష్ణాగౌడ్, నాయకులు రాజేందర్, దేశపాక శ్రీను

## ఓటు హక్కును వినియోగించాలి

బేగంపేట్ నవంబర్ 28: రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించాలని మక్తాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జలంధర్‌గౌడ్ సూచించారు. మంగళవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సభ్యులతో కలిసి సికింద్రాబాద్ జనరల్ బజార్ ప్రాంతాల్లో ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు. సోమసుందరం వీధి, కళాసీగూడ, జనరల్ బజార్ ప్రాంతాల్లోని వ్యాపారులకు, గృహిణులకు, వివిధ వర్గాల ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, మంచి పాలన అందించేందుకు మంచి నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఐదేళ్లకు ఒక్కసారి వస్తుందని చెప్పారు. ప్రజల్లో ఓటు హక్కుపై చైతన్యం తీసుకొచ్చేందుకే ఈ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి

బేగంపేట్ నవంబర్ 28: సనత్‌నగర్ నియోజకవర్గం శాశనసభ ఎన్నికలు ప్రశాంతంగ, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు సనత్‌నగర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కిషన్ రావు తెలిపారు. సనత్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం ఆరు డివిజన్‌లు ఉన్నాయి. అందులో సనత్‌నగర్, అమీర్‌పేట్, బేగంపేట్, రాంగోపాల్ పేట్, బన్సీలాల్‌పేట్, మోండామార్కెట్ డివిజన్ కొంతభాగం ఉంది. ఈ ఆరు డివిజన్‌లకు గాను ఎన్నికల అధికారులు 229 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటన్నంటిలో ఈ నెల 30న ఎన్నికల జరగనున్నాయి. ఈ ఎన్నికల నిర్వహాణకు గాను నియోజకవర్గంలో 2500 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ సారి అధికారులు వృద్ధులకు ఇంటి నుంచి ఓటు వేసే అవకాశాలను అధికారులు కల్పించారు. వృద్ధులు ఓటు వేసే విధంగా.. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నోడల్ అధికారులు పని చేశారు. నియోజకవర్గంలో మొత్తం మీద ఇంట్లో నుంచి బయటకు రాలేని 15 మంది వృద్ధులు ఇప్పటికే వారితో ఓట్లు వేయించినట్టు తెలిపారు. ఓటర్లకు ఇప్పటికే ఇంటింటికి వెళ్లి ఓటరు చిట్టిలను పంపిణీ చేసినట్టు అధికారులు వెల్లడించారు. చివరి ఘట్టంగా ఎన్నికల నిర్వహించాల్సి ఉంది. అన్ని పోలింగ్ స్టేషన్‌లతో పాటు సమస్యాత్మక ప్రాంతాల్లో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు కూడా పకడ్బందీ ఏర్పాట్లు చేశామని చెప్పారు.

**ఎన్నికల బరిలో 16 మంది అభ్యర్థులు...**

సనత్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం 16మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఒక నోటా ఉంది. ఇందులో ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులతో పాటు ఇండిపెండెంట్స్ కూడా ఉన్నారు.

**సనత్‌నగర్ నియోజకవర్గంలో ఓటర్లు సంఖ్య**

సనత్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,49,022 ఉన్నారు.

ఇందులో పురుషులు...1,29,326, మహిళలు...1,19,688, వీరిలో బీసీలు..56,684, మైనార్టీలు...37255 ఉన్నారు.

**ఉస్మానియాలోనే కౌంటింగ్ కేంద్రం..**

సనత్‌నగర్ నియోజకవర్గం ఓట్ల కౌంటింగ్ ఈ ఏడాది కూడా గతంలో లాగానే ఉస్మానియా యూనివర్సిటీలో కౌంటింగ్ జరగనుందని సనత్‌నగర్ అధికారి బాలకిషన్ తెలిపారు. ఉస్మానియాలోని కామర్స్ అండ్ బిస్‌నెస్ మేనేజ్‌మెంట్ కాలేజ్‌లో ఈ కౌంటింగ్ ఏర్పాటు చేశామన్నారు.

**ఏర్పాట్లు పూర్తి: కిషన్‌రావు ఎన్నికల అధికారి**

సనత్‌నగర్ నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు అంతా సిద్ధం చేశామని సనత్‌ననగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి బాలకిషన్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు అధికారులకు సహకరించాలని కోరారు. నిబంధనలు తప్పకుండా పాటించాలని అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.